
www.prajasakti.com

# ప్రజాశక్తి

మంగళవారం 10 అక్టోబర్ 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





## కానిస్టేబుల్ కుటుంబానికి సాయం

**ప్రజాశక్తి-నెల్లూరు :**పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన పి.పోలయ్య కుటుంబానికి తోటి బ్యాచ్ కానిస్టేబుల్స్ స్పందించి ఆదుకోవడం అభినందనీయమని ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి చేతుల మీదుగా మృతి చెందిన కానిస్టేబుల్ భార్య త్రివేణికి ఒక లక్షా ఎనిమిది వేల రూపాయల నగదు అందజేశారు. ఎస్‌పి మాట్లాడుతూ బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ పి.పోలయ్య ఇటీవల మృతి చెందడం ఎంతో భాదకరమన్నారు. పోలయ్య కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా, అండగా ఉంటుందని, వారికి శాఖాపరంగా రావలసిన అన్ని బెనిఫిట్లను అందిస్తామని హామీ ఇచ్చారు.



చెక్కు అందజేస్తున్న ఎస్‌పి

# జనం బాధలింటూ..ముందడుగు..

### ఉత్సాహంగా సాగుతోన్న పాదయాత్రలు - పేదల ఇళ్లలో భోజనం..ఆశ్రమం పొందుతూ..

**హంగు ఆర్భాటాలు లేవు...గజ మాలలు.. తరలించిన జనంతో జేజేలు కనిపించడం లేదు..జనం కష్టాలు, కన్నీళ్లు చూస్తూ చెప్పే విషయాల ఆలకిస్తున్నారు.. పసందైన భోజనాలు..మంచి సౌకర్యాలు లేవు..పేదల ఇళ్లల్లోనే భోజనం చేసి, వారి ఇళ్లలోనే ఆశ్రమం పొందుతున్నారు.. పాఠశాలలు, సామాజిక భవనాల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. సిపిఎం జిల్లాలో నిర్వహిస్తోన్న పాదయాత్రల దృశ్యాలివి. ఇటీవల వైసిపి, టిడిపిలు నిర్వహించిన పాదయాత్రలు చూసిన జనం, కమ్యూ నిస్టులు నిర్వహిస్తోన్న పాదయాత్రలకు బేరీలు వేసు కుంటు న్నారు. నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 2,3,6 తేదీల్లో మూడు చోట్ల నుంచి పాదయాత్రలు ప్రారంభమయ్యాయి. జనం బాధలు వింటూ ముందుకు సాగుతున్నారు. ఉత్సాహంగా మూడు బృందాలు ముందుకు సాగుతున్నాయి.**

**ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి :**జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 2న గుడ్లూరు మండలంలో ప్రారంభమైన పాదయాత్రకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నాయకత్వం వహిస్తున్నారు. 3 వ తేదీ సీతారామపురం మండలం, బసినేనిపల్లిలో ప్రారంభమైన జాతాకు కె.అజయ్‌కుమార్, 6న పొదలకూరు మండలం, విరువూరులో ప్రారంభమైన జాతాకు గోగుల శ్రీనివాసులు నాయకత్వం వహిస్తున్నారు. పాదయాత్రల పేరుతో నానా హంగామాలు చేస్తూ, ఎవరి బాధలు వినకుండా వెళ్లి పోయే పాదయాత్రలకు భిన్నంగా ఈ యాత్రలు సాగుతున్నాయి. ఒక్కో బృందంలో సుమారు 30 మంది సభ్యులు యాత్రలో పాల్గొం టుండగా, ప్రజలు ఎక్కడికక్కడ ఎదురొచ్చి తమ సమస్యలను చెప్పుకుంటున్నారు. అర్జీల రూపంలో నేతలకు ఇస్తున్నారు. గ్రామాల్లోనే సిపిఎం నేతలు, కార్యకర్తలు, కొన్ని చోట్ల స్థానిక ప్రజల ఇళ్లలోనే భోజనాలు చేస్తున్నారు. అక్కడే విశ్రాంతి తీసుకుంటున్నారు. వారితో మమేకమై గ్రామాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయి. నిరుద్యోగ సమస్యలు, పరిశ్రమల ఏర్పాటు, ప్రభుత్వ పాలన అనేక విషయాలను అధ్యయనం చేస్తున్నారు. ప్రజలు ప్రధానంగా నిత్యావసర ధరలు, గ్యాస్, కూరగాయలు, పెరుగుదల, ప్రజల జీవన విధానం ఎలా సాగుతుంది అనే విషయాలను చెబుతున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయని కారణంగా యువత ఎలా ఉంది. మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వల్ల కుటుంబాలు ఎలా ఉన్నాయి. అనే విషయాలను అడుగడుగునా ప్రజలు పాదయాత్ర బృందాలకు చెబుతున్నారు. ఎర్రజెండాలు చేపట్టి, ఎర్రటి వస్త్రాలు ధరించి ప్రజల వద్దకు వెళుతున్నారు. గతంలో అనేక సార్లు సిపిఎం పాదయాత్రలు నిర్వహించింది. అనేక విజయాలు సాధించింది.



కావలిలో సాగుతున్న సిపిఎం పాదయాత్ర

కమ్యూనిస్టులు మాత్రమే సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తారని, ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

**ఉత్సాహంగా పాదయాత్రలు**

సిపిఎం పాదయాత్రలు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాయి. రామాయట్నం నుంచి ప్రారంభమైన పాదయాత్ర సోమవారం జలదంకి 9వమైలు నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. జలదంకి, జమ్మలపాళెం, వెంగళరావు నగర్ నుంచి కావలిలోని ప్రవేశించింది. ఉదయగిరి రోడ్డులో జరిగిన బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడారు. రాత్రికి కావలిలోనే బసచేయనున్నారు. సీతారామపురం నుంచి ప్రారంభమైన యాత్ర పాత జంగాలపల్లి, అశ్వనీపురం, మీదుగా ఆత్మకూరు చేరుకుంది. రాత్రికి వాసిలిలో బస చేస్తారు. ఆత్మకూరులో జరిగిన యాత్రలో ప్రజలు అనేక సమస్యలను నేతల దృష్టికి తీసుకొచ్చారు. ఆత్మకూరుకు వచ్చిన పరిశ్రమ బద్వేల్‌కు తరలిపోయిందని, మా ప్రాంతానికి పరిశమలు లేకుండా పోయాయని తెలిపారు. ధరలు, ఇతర సమస్యలపైనా అర్జీలను సమర్పించారు. పొదలకూరు నుంచి ప్రారంభమైన యాత్ర జట్ల కొండూరు సత్రం నుంచి ప్రారంభమైంది. రామదాసు కండ్రిగ, ఎర్రగుంట, వడ్డిపాళెం, వెంకటాచలం మీదుగా రాత్రికి తిక్కవరం చేరుకుంది. సాగునీటి సమ స్యలపై రైతులు నేతల దృష్టికి తీసుకొచ్చారు. లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రైతులు చూస్తున్నారు. మూడు పాదయాత్రలు ఉత్సాహ పూరిత వాతావరణంలో సాగుతున్నాయి. ఈనెల 13న నెల్లూరు చేరుకుంటాయి. స్థానిక నర్తకి సెంటర్‌లో జరిగే బహిరంగ సభలో రాత్రికి నేతలు పాల్గొంటారు.



వెంకటాచలం చేరిన సిపిఎం పాదయాత్ర



ఆత్మకూరులో పాదయాత్ర బృందం

## పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ

### కలెక్టర్ ఎం హరినారాయణన్

**ప్రజాశక్తి -నెల్లూరు :**ఇసి ఆదేశా మేరకు ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఎం హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో ఈనెల 16 నుంచి నవంబర్ 10 వరకు జరిగే ఇవిఎం, వివిప్యాట్స్, మొదటి దశ పరిశీలన గురించిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌డిఒ కార్యాలయం ఆవరణంలోని గోడౌన్ లో ఈవిఎం, వివిపాట్స్ మొదటి దశ పరిశీలన ఈనెల 16 నుండి నవంబర్ 10 వరకు ప్రతిరోజూ జరుగుతుందన్నారు. వివిధ స్థాయి అధికారుల పర్యవేక్షణలో జరిగే ఈ పరిశీలనకు రాజకీయ పార్టీలు తమ ప్రతినిధులను పంపాలని కోరారు. రాజకీయ పార్టీలు తమ ప్రతినిధుల పేర్లను ఈనెల 14 లోపు తెలియజేస్తే వారికి ఐడెండిటి కార్డులు అందజేస్తామన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ వెంకట నారాయణమ్మ, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

## రైతులకు మంత్రి 'కాకాణి' చేసిందేమీ లేదు..

### పాదయాత్రలో సిపిఎం నాయకుల విమర్శ

**ప్రజాశక్తి -వెంకటాచలం**

జిల్లా రైతులకు వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేసిందేమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు విమర్శించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోరుతూ పొదలకూరు మండలంలో ప్రారంభమైన సిపిఎం పాదయాత్ర సోమవారం వెంకటాచలంలోని తిక్కవరప్పాడుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రిగా కాకాణి గోవర్ధన్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి ఇప్పటివరకు రైతులకు ఆయన చేసింది ఏమీ లేదన్నారు. రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతుల అవసరాలను పట్టించుకోకుండా మంత్రి కాకాని కాంట్రాక్టర్లు లబ్ధి కోసం పని చేస్తున్నారని విమర్శించారు. పంట పొలాలను ముంపునకు గురిచేస్తున్న నక్కల కాలువ మరమ్మత్తులను ప్రారంభించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. క్రిబ్కో పరిశ్రమ కోసం సర్వేపల్లి వద్ద సేకరించిన భూముల్లో వెంటనే ఫ్యాక్టరీ నిర్మించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్ రావు, సిపిఎం మండల కన్వీనర్ ఓ.వి కష్ణయ్య, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.కిరణ్ కిషోర్, జిల్లా కమిటీ నాయకులు శివకుమారి, ప్రసాద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు గోగుల శ్రీనివాసులు

## పాదయాత్రను జయప్రదం చేయాలి : సిపిఎం

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :**చేయి చేయి కలుపుదాం.. పోరాడి అభివృద్ధి సాధిద్దాం.. అని సిపిఎం, సిఐటియు మండల కార్యదర్శులు వేగూరు వెంకయ్య, మారుబోయిన రాజా పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా సమగ్రా భివృద్ధి కోసం సిపిఎం చేపట్టిన పాదయాత్ర ఈనెల 11, 12 తేదీల్లో తోటపల్లిగూడూరు మండలంలో జరగనుందన్నారు. పాదయాత్రను జయప్రదం చేయాలని వెంకయ్య, రాజాలు కోరారు. సోమవారం వారు మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ ప్రజా ప్రతినిధులకు ఉద్యోగాల కల్పన అంశం ఒక హామీగా మారిందని విమర్శించారు. స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ కల్పిస్తాం, అందుకు అవసరమైన శిక్షణ కేంద్రాల ను ఏర్పాటు చేస్తామని ఐదేళ్లకు ఒకసారి చెప్ప డం, మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు ఆఊసే ఎత్తక పోవడం పరిపాటి అయిందని విమర్శించారు.



మాట్లాడుతున్న సిపిఎం, సిఐటియు నాయకులు

## న్యాయవాదుల రిలే దీక్షలు

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ వారు కోర్టులో దాఖలు చేయు ప్రతీ పిటిషన్ పైన రూ. 20 వెల్ఫేర్ స్టాంపును అంటించాలని తీసుకున్న ఏక పక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా కందుకూరు రెవెన్యూ డివిజన్ ఆఫీస్ ఎదురుగా సోమవారం న్యాయవాధులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.ఆ నిర్ణయం సామాన్య ప్రజానీకానికి ఇబ్బందికరంగా ఉంటుందని, తక్షణమే ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కందుకూరు న్యాయవాదులు సంఘం అధ్యక్షులు మామిడిపల్లి మల్లికార్జున రావు, సీనియర్ న్యాయవాదులు బెజవాడ కష్ణయ్య చౌదరి, సన్నేబోయిన శ్రీనివాస్ నాయుడు, పేదేటి భాస్కర్ రావు, బక్క మంతల వెంకటేశ్వర్లు, కొత్తూరు హరి కోటేశ్వరావు, పండిట్ సంపత్ కుమార్, టి వెంకటేశ్వరరావు, దారా మాధవరావు, సింహాద్రి,ఎస్ పవన్ కుమార్ ఉన్నారు.



కందుకూరులో దీక్ష చేస్తున్న న్యాయవాదులు

## ఎన్నికలకు సిద్ధం కావాలి : నారాయణ

**ప్రజాశక్తి-నెల్లూరు :**ఎపిలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం ఏ సమయంలోనైనా నోటిఫికేషన్ విడుదల చేయవచ్చునని, ఈ నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం ఆయన నగరంలోని 10వ డివిజన్ ప్రాంతంలో పర్యటించారు. స్థానిక టిడిపి నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. నేతలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఆయన కార్యకర్తలతో సమావేశమయ్యారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే జైలు నుంచి విడుదల అవుతారన్నారు. టిడిపి మేనిఫెస్టోను ప్రజలలోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి నారాయణ

## ఇంటింటా కరపత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి-కందుకూరు :**నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జిస ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో కందుకూరు పట్టణంలోని 32 వ వార్డులో బాబుతో నేను కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. నేతలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా జైల్లో పెట్టారన్నారు. ఆయన అవినీతి చేసినట్లు జగన్మోహన్ రెడ్డి నిరూపించలేక పోతున్నారన్నారు. వార్డు అధ్యక్షులు ముప్పవరపు వేణు, స్థానిక నాయకులు కొమరా రమణయ్య, చుంచు వేణు, ఓరుగంటి రామ్మూర్తి, మాదాల మాల్యాద్రి, గొల్లప్రోలు కొండలరావు, వీర వెంకట్రావు నాయకులు చిలకపాటి మధు బాబు, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, పసుపులేటి శీను, చుండూరి శీను, బత్తిన ఆదెమ్మ, ముచ్చు వేణు, పులి నాగరాజు ఉన్నారు.



## చంద్రబాబుకు మద్దతుగా కొనసాగుతున్న దీక్షలు



కందుకూరులో..

**ప్రజాశక్తి-కందుకూరు :**టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కందుకూరులోని టిడిపి కార్యాలయం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 27వ రోజుకు చేరాయి. దీక్షలో పాల్గొన్న కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చీకటిపాలన నడుస్తోందని, సైకో పాలనలో ప్రజలంతా అల్లాడిపోతున్నారని విమర్శించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నాయకులు కంద్రా మాల్యాద్రి, నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధుబాబు, గోచిపాతల మోషే, బెజవాడ ప్రసాద్, తల్లనేని సుబ్బారావు, సుదర్శి శ్రీనివాసులు, దివి మాధవరావు, రావుల రవి, లక్కంరాజు నరేష్, నాగరాజు, చుండూరి శ్రీను, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, షేక్ షరీఫ్, మాదాల రవి, దువ్వూరి రమేష్, లింగాబత్తిన మాల్యాద్రి ఉన్నారు.

**నెల్లూరు :** టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయు డుకి మద్దతుగా రూరల్ నియోజకవర్గ పరిధిలోని 37 డివిజన్, క్రాంతి నగర్లో సంఘీభావ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , మాజీ మేయర్ ఎన్ భాను శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ సర్వే చేసినా టిడిపి, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని, వైసిపికి ఘోర పరాభవం తప్పదని చెబుతున్నా యన్నారు.క్లస్టర్ ఇంఛార్జ్ జలదంకి సుధాకర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, టి.ఎస్. శ్రీనాథ్, పాతపాటి విజయ్ మోహన్ రెడ్డి, మిద్దె శ్రీనాథ్, సుధాకర్ నాయుడు, మాల్యాద్రి నాయుడు, మాగంటి ప్రసాద్ నాయుడు, జయశంకర్, శ్రీనివాసులు, ఉన్నం మహేష్, కార్తీక్, ప్రసాద్, జార్జ్, గౌస్ బాషా, ఫయాజ్, సిరాజ్, అఖిల్, పద్వీరాజ్, సురేష్, పి.వి. రాజేష్, బండి రమేష్, గోవింద్, శీను, సింహయ్య, చినవెంగళ రావు, మల్లేష్, సాయిచంద్, విజయ్ ఉన్నారు.

**నెల్లూరు అర్బన్ :**చంద్రబాబు అక్రమ ఖండిస్తూ. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద బాబుతో మేము సైతం... దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలో పెద్ద సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొని..బాబుతో నేనంటూ...మద్దతు తెలిపారు. కోటంరెడ్డి ఆధ్వర్యంలో వినూత్న నిరసన చేపట్టారు. గేదె మెడలో పాలిచ్చే గేదెల్లారా...మీరన్నా పరిపాలించడం నేర్పండి .. మూర్ఖపు జగన్ రెడ్డికి అంటూ వాల్ పోస్టర్ వేశారు.



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో..

## 'జగనన్నకు చెబుదాం' అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

**ప్రజాశక్తి -నెల్లూరు :** జగనన్నకు చెబుదాం.. కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చే అర్జీలకు సంతృప్తికరస్థాయిలో పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డిఆర్‌ఒ వెంకట నారాయణమ్మ, జెడ్‌పి సిఇఒ చిరంజీవితో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖల జిల్లా అధికారులు జగనన్నకు చెబుదాం.. కార్యక్రమంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించేలా కషి చేయాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా, హౌసింగ్ పిడిలు సాంబ శివారెడ్డి, రవీంద్ర, నాగరాజు, డిపిఒ సుస్మిత, ఇరిగేషన్, ఎస్పిడిసిఎల్ ఎస్‌ఈ లు కష్ణమోహన్, విజయన్, డీఈఓ గంగా భవాని, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సోషల్ వెల్ఫేర్ డిడి రమేష్ , జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు ఉన్నారు.

**ఎస్‌పి కార్యాలయంలో..**

స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమ స్యల పరిష్కార వేదిక 'స్పందన' కార్యక్రమంలో ఉద్యోగాల పేరిట మోసం, వద్ద తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, దొంగతనం, భూ, ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, అనధికార చీటీలు, ఉద్యోగాలు, కుటుంబ కలహాలు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు, సమస్యలకు చెందిన 165 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లోని ఉమేష్ చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో స్పందన కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొన్నారు.

**కందుకూరు :** కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి 18 అర్జీలు వచ్చినట్లు కమిషనర్ ఎస్ మనోహర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సెక్షన్ హెడ్స్ అందరూ పాల్గొన్నారు. కమిషనర్ చాంబర్లో ప్రతి సోమవారం జరిగే స్పందన, డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కమిషనర్ ఎస్ మనోహర్ కోరారు.



కందుకూరులో అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ మనోహర్

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాశక్తి- గుడ్లూరు**

మండలంలో ప్రభలే సీజనల్ వ్యాధుల నివారణకి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు సూచించారు. మండలంలోని పూరేటిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేశారు. గ్రామములో ఎక్కువమందికి జ్వరాలు, దగ్గు, జలుబు సోకిన వారందరికీ అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ కోసం కొంతమంది రోగులను కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్య సిబ్బంది ,ఆశా వర్కర్లు అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

**పోషకాహారంతో ఆరోగ్యం**

ఇంట్లోనే తేలికగా తయారు చేసుకునే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం పరిరక్షణలో ఉంటుందని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. గుడ్లూరు మండలం పూరేటిపల్లిలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం పక్కనే అంగన్‌వాడీలు తయారుచేసిన రకరకాల పదార్థాలు ప్రదర్శన నిర్వహించారు. రాగి పిండితో చేసిన లడ్డులు, సజ్జ బూరెలు, బెల్లంతో తయారు చేసిన వేరుశనగ ముద్దలు,ఆకుకూరలతో తయారుచేసిన పదార్థాలు ఉంచారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ మారుతిరావు

## గురుకుల పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలి : ఆవాజ్

**ప్రజాశక్తి -నెల్లూరు :**మైనారిటీ గురుకుల పాఠశాలను వీలైనంత త్వరగా పూర్తిచేసి విద్యార్థులు ఆటోనగర్ నుంచి అక్కచెరువుపాడుకు మార్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆవాజ్ జిల్లా నాయకులు కోరారు. సోమవారం స్పందన కార్యక్రమంలో పాల్గొన్న ఆవాజ్ జిల్లా నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ జిల్లా మైనా రిటీ సంక్షేమ శాఖ అధికారులు ఈ పాఠశాల నిర్మాణ పనులు 2020 నాటికి పూర్తి చేస్తామని చెప్పారన్నారు. రాష్ట్రంలో వచ్చే సంవత్సరంలో ఎన్నికలు ఉన్నందున కోడ్ వచ్చే అవకాశముందని, ఈ నేపథ్యంలో రానున్న మూడు నెలల్లోగా గురుకుల పాఠశాల పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా, మహమ్మద్ సర్దార్ అహ్మద్, షేక్ ఫయాజ్, షేక్ మీరా, షేక్ ఉస్మాన్, షేక్ ఫయాజ్ ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి అహ్మద్ బాషా ఉన్నారు.



అర్జీ అందజేస్తున్న ఆవాజ్ నాయకులు

## కందుకూరు అభివృద్ధిపై చర్చకు సిద్ధం

### ఎంఎల్‌సి 'తూమాటి'కి టిడిపి సవాల్

**ప్రజాశక్తి-కందుకూరు :** వైసిపి ఎంఎల్‌సి తూమాటి మాధవరావు ఆదివారం చేసిన వ్యాఖ్యలపై టిడిపి నేతలు భగ్గుమన్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో సోమవారం టిడిపి నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్‌సి మాధవరావు అంటే తమకు గౌరవం ఉందని, కానీ ఆదివారం ఆయన మాట్లాడిన మాటలు బాధాకరమన్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకోవడాన్ని ఎద్దేవా చేశారు. ఈ నాలుగున్నరేళ్ళలో కందుకూరులో అభివద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలని, నిమ్జ్ విషయం ఎమ్మెల్సీకి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి తెచ్చిన ఏషియన్ పేపర్ పరిశ్రమను తరిమి కొట్టడమే వారి చేసిన అభివద్ధా ? అని ప్రశ్నించారు. వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, పార్లమెంటు నాయకులు పసుపులేటి శ్రీనివాసులు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, ఉలవపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రమేష్, దువ్వూరి రమేష్ పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

## పారిశుధ్యం అధ్వానం

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు పట్టణంలోని 27 వ వార్డు పడమర యాదవపాలెం లో పారిశుధ్య పరిస్థితులు అధ్వాన్నంగా ఉండటంతో అంటు రోగాలు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత నెల 28న పడమర యాదవ పాలెంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. కాలువల్లో ప్లేట్లు, గ్లాసులతో పాటు వ్యర్థాలు వేశారు. దీంతో కాలువలు పూర్తిగా నిండిపోయాయి. కార్మికులు కాలవలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు నిలువచేరి దోమలకు నివాసంగా మారాయి. జ్వరాలు పెద్ద ఎత్తున రావడంతో కాలువలు శుభ్రం చేయడం లేదని వసంత అనే మహిళ ఫిర్యాదు చేసింది. వాలంటీర్ల దష్టికి తీసుకువెళ్లింది. పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## విరాళం అందజేత

**ప్రజాశక్తి-కందుకూరు :**అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా ఇటీవల అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం జరిగింది. అలివేటి మండపానికి దాతలు తమ సహాయ సహకారాలు అందించాలని ఎంఎల్‌ఎ విజ్ఞప్తి చేశారు. దీనిలో భాగంగా సోమవారం పట్టణంలోని గుర్రం వారి పాలెం వాస్తవ్యులు కీర్తిశేషులు ఉప్పుటూరి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం భార్య వెంకట సుబ్బమ్మ కుమారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, వెంకట రమణయ్య లు రూ. 1,11,111 నగదును, రెండు గ్రాముల బంగారం విలువచేసే రూ. 12,500 నగదును ఆలయ పునర్ నిర్మాణ కమిటీ సభ్యులకు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం అందజేశారు. కీర్తిశేషులు దేవకి క్రిష్టయ్య భార్య కీర్తిశేషులు శేషమ్మ జ్ఞాపకార్థం కుమారుడు దేవకి సత్యనారాయణ కోడలు లక్ష్మి మనవడు చోహన్ సాయి గుప్తా 25,116 అందజేశారు. వెంకటరెడ్డి, ఆవుల మాధవరావు, గాండ్ల ఉప్పుటూరి వెంకట రమణయ్య,సుబ్బారావు, బసవయ్య, పబ్బిశెట్టి శివ, మురారిశెట్టి శ్రీకాంత్ ఉన్నారు.



## పోషకాహారంపై అవగాహన

**ప్రజాశక్తి-మర్రిపాడు** : మండలంలోని చుంచులూరు సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మహిళలకు చిరుధాన్యాలతో కూడిన పోషకాహారాన్ని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రాధమ్మ మహిళలకు అందజేశారు. ఈమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో శ్రేయస్కరమన్నారు. విలువైన పోషకాహారం, మంచి ఆరోగ్య పరిశుభ్రత, చిరు ధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ చర్యలు, స్వచ్ఛత ఇమ్యునైజేషన్ పోషణ్ల అవగాహన కలిగించారు. పలువురికి పోషకాహార పదార్థాలను అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నాగమణి శ్రీకర, ఆదిలక్ష్మి తిరుపాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం..

**ప్రజాశక్తి-సంగం** : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జరుగుతున్న జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో సిద్ధీపురం గ్రామ సర్పంచ్ బంద్ల ప్రసన్న, వైసిపి నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. పంచాయతీ తీర్మానం లేకుండా తమ గ్రామంలో అధికారులు ఉపాధి హామీ పథకంలో అడిషనల్ మేట్ను నియమించారని తెలిపారు. సిద్ధీపురం గ్రామంలో వలంటీర్లు, రేషన్కార్డులో ఇద్దరికి ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇస్తున్నారని ఫిర్యాదు చేశారు. గ్రామంలో నిరంతరం పనులు చేయిస్తున్న మేట్ శ్రీధర్ను తొలగించి పంచాయతీ తీర్మానం లేకుండా అడిషనల్ మేట్ నియమించడం సరికాదన్నారు. మేట్ శ్రీధర్ను కొనసాగించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా అధికారులు పాటించడం లేదని వాపోయారు. పరిశీలించి న్యాయం చేస్తామని తహశీల్దార్ నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో పలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-వరికుంటపాడు** : మండలంలోని స్థానిక వైద్యశాలలో సోమవారం వైద్యాధికారిణి కరిష్మా ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకం కింద తొమ్మిది మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వారికి షుగర్, బిపి, స్కానింగ్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులు కాన్పు అయ్యేంత వరకు తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే పోషణ విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. అవసరమైనా స్కానింగ్ పరీక్షలు చేయించుకోవద్దన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఆయేషా, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికీ వైద్యం

**ప్రజాశక్తి-జలదంకి** : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో అందరికీ వైద్య సేవలు అందుతున్నాయని ఎంపిడిఒ శ్రీధర్బాబు తెలిపారు. సోమవారం చామదల పంచాయతీ సచివాలయ ఆవరణంలో సర్పంచ్ పలుకూరి సీతారామయ్య అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని పలువురు శిబిరానికి వచ్చి డాక్టర్ల వద్ద పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులను తీసుకెళ్లారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం గురించి తెలియజేస్తూ స్టాల్ ను ఏర్పాటు చేశారు. గర్భిణులకు, చిన్నారులకు, కిశోర బాలికలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను తెలియజేస్తూ, గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. వైసిపి నేతలు పసుపులేటి ప్రసాదు, సచివాలయ కన్వీనర్ వంటేరు చిన్న లక్ష్మీ నర్సారెడ్డి, కోటి రెడ్డి, పలుకూరి రవిచంద్ర, ఎంఇఒ-2 నాగేశ్వరరావు, మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్ సోమేశ్వరరావు, జలదంకి పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ఎ.శ్రీనివాసులు, గట్టుపల్లి పిహెచ్సి వైద్య అధికారిని డాక్టర్ జె.వర్షిణి, డాక్టర్ సుజిత్, (కావలి ఏరియా హాస్పిటల్) చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ రెడ్డి రాజేష్(నారాయణ హాస్పిటల్ నెల్లూరు) ఎస్ హరిప్రసాద్ హెల్త్ ఎడ్యుకేటర్, పంచాయతీ కార్యదర్శి బుజ్జమ్మ, వలంటీర్లు, మెడికల్ సిబ్బంది, తదితరులున్నారు.

## డిఇగా చంద్రమౌళికి ఉద్యోగోన్నతి

**ప్రజాశక్తి-ఉదయగిరి** : మండల జలవనరుల శాఖ డిఇగా కందుకూరి చంద్రమౌళి ఉద్యోగోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సీతారామపురం, గండిపాలెం, ఉదయగిరి తదితర ప్రాంతాల్లో ఎఇగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయగిరి డిఇగా పదవి బాధ్యతలు గురువారం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఉన్నతాధికారులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకితభావంతో పని చేస్తానన్నారు.

## నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

**ప్రజాశక్తి-జలదంకి** : మండలంలోని అన్నవరం పంచాయతీలో మంగళవారం జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొంటారని మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

## బాల్య వివాహాలను నివారించాలి

**ప్రజాశక్తి-కావలి** : ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లో సోమవారం బాల్య వివాహాల వల్ల నష్టాలపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రమ్య, డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, సూపర్వైజర్ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేకు సహకరించాలి

**ప్రజాశక్తి-ఉదయగిరి** : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వేకు మండల ప్రజలు సహకరించాలని తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 పంచాయతీల్లో తిరుమలాపురం, బండగానిపల్లి, చౌడేపల్లి, పుల్లాయపల్లి గ్రామాల్లో ప్రస్తుతం రీసర్వే జరుగుతున్నాయి. సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులందరికీ ముందస్తుగానే నోటీసులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భోజన పొట్లాలు పంపిణీ

**ప్రజాశక్తి-కావలి** : తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే స్పందన అర్జీదారులకు ఆర్డిఒ శీనానాయక్ ఆదేశాల మేరకు రెడ్క్రాస్ ద్వారా ప్రతీ సోమవారం మజ్జిగ, భోజనం పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేస్తున్నామని రెడ్క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం రెడ్క్రాస్ సభ్యులు, రక్తదాత పర్వతరెడ్డి వేణుగోపాల రావు సహకారంతో స్పందన అర్జీదారులకు భోజనపొట్లాలు పంపిణీ చేశారు. దాత వేణుగోపాలరావును రవిప్రకాష్ అభినందించారు. కార్యక్రమంలో రెడ్క్రాస్ సిబ్బంది పద్మావతి, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ బెల్ బహూకరణ

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న మల్లిక ఇందిరమ్మ అనే ఉద్యోగిని ఆమె కుటుంబ సభ్యుల పేరిట తాను పనిచేస్తున్న ఆత్మకూరు బాలికల హైస్కూల్కు, బల్లేపాడు హైస్కూల్కు, ఆమె చదివిన ఎల్ఆర్పల్లి హైస్కూల్కు లాంగ్బెల్ ఎలక్ట్రికల్ గంటలను బహుమతిగా అందజేశారు. ప్రమాదవశాత్తు అనారోగ్యంతో మృతి చెందిన తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం విద్యార్థుల సౌకర్యార్థం ఎలక్ట్రికల్ బెల్ను బహూకరించినట్లు తెలిపారు. త్వరలో మహిమలూరు, కరటంపాడు హైస్కూల్కు కూడా ఈ ఎలక్ట్రికల్ గంటలను అందించనున్నట్లు ఇందిరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మను స్కూలు అధ్యాపకులు, సిబ్బంది సన్మానించి అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్కు ఎంపికలు

**ప్రజాశక్తి ఇందుకూరుపేట** : మండలంలోని పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అండర్ -14, 17 బాల, బాలికల రాష్ట్రస్థాయి ఎంపికలు జరిగాయి. ఈ పోటీలలో పల్లిపాడు విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో అండర్ -14 విభాగ బాలికలు ఎస్.శ్రావ్య, ఎం వైష్ణవి, ఈ చైత్రలు అండర్-17 బాలికల విభాగంలో వి.హాసిని అండర్ -14 బాలుర విభాగంలో ఎస్.సాయిచరణ్తేజ్, ఎల్.సుశాంత్సాయి, ఎస్.శ్రీనివాసులు, ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.ఖాజ్ ప్రసూన, పిఇటి పి.ఉషారాణి పాల్గొన్నారు.

## భూ హక్కు పత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి-దగదర్తి** : మండలంలోని అనంతవరం పంచాయతీలోని పంచాయతీ కార్యాలయంలో సోమవారం రీసర్వే సంబంధించిన భూ హక్కు పత్రాలను నాయకులు గోగుల వెంకయ్య, తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి భూ సంబంధించిన సరైన పత్రాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రీ సర్వే పేరున లబ్దిదారులందరికీ పట్టాలు పాసుపుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రీ సర్వే డి టి ప్రవీణ్, సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు.

## మామిడి మొక్కలు పంపిణీ

**ప్రజాశక్తి-కావలి రూరల్** : మండలంలోని లింగంగుంట గ్రామానికి చెందిన కాకి తిరుమలమ్మ అనే రైతుకు ఒక ఎకరా పొలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు పండించే విధానంలో భాగంగా సిఎఫ్ఎ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవసాయకులు జవహర్ ద్వారా పండ్ల మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధికారి సబ్జెక్ట్ స్పెషలిస్ట్ షేక్ మెహబూబ్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఆర్గనైజర్ సి.హెచ్.శ్రుతిని కుమారి పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సిపిఎం పాదయాత్రలు




మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

### జలదంకిలో సిపిఎం పాదయాత్రకు ఘన స్వాగతం

**ప్రజాశక్తి-జలదంకి** : నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర సోమవారానికి మండల కేంద్రమైన జలదంకికి చేరింది. అక్టోబర్ 2న గుడ్లూరు మండలంలోని రామాయపట్నం పోర్టు సందర్శన అనంతరం చేవూరులో సభ జరిగింది. పోర్టు నుంచి ప్రారంభమైన సిపిఎం పాదయాత్ర ఉలవపాడు, కందుకూరు, గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, కొండాపురం, కలిగిరి మండలాల మీదుగా జలదంకి మండలంలోని చినక్రాక గ్రామానికి ఆదివారం సాయంత్రానికి చేరుకుంది. జలదంకిలో సిపిఎం నేతలు రావి మాల్యాద్రి, గడ్డం మాల్యాద్రి, బత్తుల నరసింహ, ఆంథోనిబాబు, తదితరులు పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. జలదంకిలో ప్రధాన గ్రామంతో పాటు ఎస్సి కాలనీలలో పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా జలదంకి బస్టాండ్ సెంటర్లో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలోని సమస్యలన్నీ సమగ్రంగా పరిష్కరించాలని కోరుతూ జిల్లా అభివృద్ధి కోసం సిపిఎం పాదయాత్ర చేపట్టిందని తెలిపారు. రామాయపట్నం పోర్టును కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మించాలని, సోమశిల హైలెవెల్ కెనాల్, రాళ్లపాడు ప్రాజెక్టు, సీతారామ సాగర్, గండిపాలెం ప్రాజెక్ట్, పెద్దారెడ్డిపల్లి రిజర్వాయర్, సర్వేపల్లి రిజర్వాయర్, ఆధునికీకరణ పనులకు ప్రభుత్వం నిధులు కేటాయించి సత్వరమే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టులకు అనుసంధానంగా ఏర్పడిన పరిశ్రమలలో స్థానికులకు 75శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో ప్రత్యేక ప్రాధాన్యతతో పరిశ్రమలు ఏర్పాటు చేసి, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. నెల్లూరు జిల్లాలో విమానాశ్రయం పనులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని నడికుడి- శ్రీకాళహస్తి రైల్వే లైన్ల నిర్మాణంలో భాగమైన రాపూరు, ఆత్మకూరు, వింజమూరు, వరికుంటపాడు మీదుగా వెళ్లే రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించి, పనులు తొందరగా పూర్తి చేసి మెట్ట ప్రాంత ప్రజానీకానికి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దష్ట్యా ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచి కనీస వేతనం రూ.600 ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాలలోనూ అమలు చేయాలన్నారు. బిట్రగుంట లోకో షెడ్ ఆధునికీకరణ, జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్లను త్వరగా నిర్మించాలన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఆర్బికెల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, యాంత్రీకరణ పనిముట్లు రైతులకు పూర్తిస్థాయిలో అందజేయాలని, రైతన్నలు పండించిన ప్రతి పంటను గిట్టుబాటు ధరలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలోని ఆర్బికె, ఎఫ్సిఐల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. జలదంకి, కావలి, బోగోలు మండలాలలో తాగునీటి సమస్యల పరిష్కారానికి సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ను నిర్మించి ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. పంట కాలువలకు పూడికతీత పనులు కేటాయించి పనుల కోసం నిధులు కేటాయించి వ్యవసాయానికి తోడ్పడాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రహనాబేగం, గండవరపు శేషయ్య, వేణు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు షేక్ శంషాద్, షేక్ రహ్మామా, నారాయణ, ప్రసాదు, యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.




### పెద్ద పావని ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించాలి

**ప్రజాశక్తి-కావలి రూరల్** : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి సాధన కోసం గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో చేపట్టిన పాదయాత్ర సోమవారం కావలి పట్టడానికి చేరుకుంది. అనంతరం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కావలి పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య అధ్యక్షత వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కావలి పట్టణంలోఉన్న పెద్దపని ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని, పట్టణంలో భూగర్భ డ్రెయినేజీ, తుమ్మలపెంట రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. కావలి పట్టణ ప్రజలకు నిత్యం నీటి సరఫరా చేయాలని, పట్టణంలో రోడ్లు డ్రెయినేజీ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పోరాటాలను కొనసాగిస్తుందన్నారు. ఈ పోరాటాల్లో ప్రజలు పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్ర ముగింపు 13వ తేదీన నెల్లూరు నగరంలో నర్తకి సెంటర్లో బహిరంగా సభతో ముగుస్తుందని తెలిపారు. ఈ సభకు రాష్ట్ర కేంద్రం సిపిఎం నాయకులు హాజరై ప్రసంగిస్తారన్నారు. ఈ సభకు ప్రజలు రైతులు కార్మికులు వచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె.రెహనా బేగం, గండవరపు శేషయ్య, కావలి పట్టణ కమిటీ సభ్యులు ఎస్.వెంకయ్య, సిపిఎం నాయకులు టి.సుబ్బరామ శర్మ, జి.వెంకటేశ్వర్లు, టి.మాల్యాద్రి, పి.తిరుపాలు, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, చెన్నయ్య, బోగిశెట్టి కిష్టయ్య, పసుపులేటి శ్రీనివాసులు, భోగిశెట్టి నరసింహం, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్ కుమార్, రాకేష్, అజయ్ కుమార్, ప్రజలు కార్మికులు పాల్గొన్నారు.




సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

### జిల్లా వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలందించాలి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలను గుండెకు వైద్యులను ఏర్పాటు చేసి ఈ వైద్యశాలలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని స్కానింగ్ కూడా ఏర్పాటు చేసి 24 గంటలు ఎమర్జెన్సీ అందుబాటులో ఉంచి వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కటారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పాదయాత్రలో భాగంగా సోమవారం ఆత్మకూరు మండలం అశ్విన్నిపురం ఎస్సి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో అశ్వినీపురం మహిళలు సమస్యలపై అజయ్ కుమార్కు వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్కడి పాదయాత్రగా బయలుదేరి ఆత్మకూరు పట్టణం చెరువు వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు భారీగా బాణసంచా తపిట్లతో పూల వర్షం కురిపిస్తూ పాదయాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ నుండి బయల్దేరి ఆత్మకూరు పట్టణంలో భారీగా పాదయాత్ర సాగింది. ఈ పాదయాత్ర సిపిఎం కార్యాలయానికి చేరుకుని అక్కడ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అజయ్కుమార్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా సమగ్ర అభివృద్ధి చెందడానికి కోసం రాజకీయ నాయకులు పార్టీలు దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధికి కృషి చేయడం లేదని తెలిపారు. గతంలో ఉండే పాలకులు 75 సంవత్సరాలు అనంతరం ముఖ్యంగా మెట్ట ప్రాంతాలైన ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని పలు మండలాలు ఇప్పటికీ కూడా మెట్ట ప్రాంతంగానే ఉంటున్నాయని తెలిపారు. వలసలు గతం కంటే అధికంగా ఉన్నాయన్నారు. తాము తిరిగిన పాదయాత్రలో సీతారామపురంలో శిలాఫలక ముందుగాని ఎటువంటి ప్రాథమిక అక్కడ ఇవ్వలేదని ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్లకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు కూడా నిధులు కేటాయించలేదని తెలిపారు. దాదాపు సీతారాంపురం మండలం నుండి దుత్తలూరు, ఉదయగిరి, వరికుంటపాడు, కట్టు కొండాపురం, కలిగిరి, అనంతసాగరం, కలువాయి, చేజర్ల, సంఘం ఆత్మకూరు మండలాలన్నీ కూడా 16 మండలాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురయ్యాయని కమ్యూనిస్టు పార్టీగా తాము వాదిస్తున్నామని తెలిపారు. బద్వేలు నుండి బయల్దేరితే ఆత్మకూరు మధ్యలో ఏదైనా ఆపద వస్తే దిక్కు లేదని కాబట్టి ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాలను అప్ గ్రేడ్ చేసి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ వైద్యశాలకు మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి లేక ఎక్కువ మంది వలసలు వెళ్తున్నారని తెలిపారు. నారంపేట వచ్చిన ఫ్యాక్టరీని బద్వేల్కు తరలి వెళితే స్థానికంగా ఉన్న మంత్రి, ఎంఎల్ఎ గానీ ఈ ప్రభుత్వం చూస్తూ ఉందన్నారు. అదే ఈ ఫ్యాక్టరీ ఆత్మకూరులో వచ్చి ఉంటే అనేకమంది యువతకు ఉపాధి దొరికేదని తెలిపారు. ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. జిల్లాకి సోమశిల ప్రాజెక్టు మనకు ఒక వరం లాంటిదని, అలాంటి సోమశిల వరదల కారణంగా అప్రన్ దెబ్బతింటే ఇప్పటికీ పట్టించుకోకపోవడం ఎంతో దుర్మార్గమన్నారు. ఇకనైనా స్థానిక ఎంఎల్ఎ ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఆత్మకూరు నుండి సోమశిలకు వెళ్లే రోడ్డు మార్గం 70 ఎంఎం కనిపిస్తుందని, ఆత్మకూరు నుండి వింజమూరు వెళ్లే మార్గం సినిమా కనిపిస్తుందన్నారు. దళితులకు శ్మశానాలు లేవని, దళితులు రోజు అంబేద్కర్ బొమ్మ చుట్టూ తిరుగుతూ పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు మనం నిద్రలేచే లోపల ఊరంతా కూడా పరిశుభ్రం చేస్తారన్నారు. అనంతరం రైతు జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగళి పుల్లయ్య, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, పట్టణ కార్యదర్శి డేవిడ్రాజు, జిల్లా కెవిపిఎస్ నాయకులు ఆత్మకూరు నాగయ్య మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు షేక్ సంధాని, ఎపి రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ ప్రసాద్, కృష్ణమోహన్, ఐద్వా నాయకురాలు గుల్జార్ బేగం, కొండ లక్ష్మమ్మ, కళాకారులు గద్దర్ బాబు తదితరులు ఉన్నారు.

## అదానీ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం దాసోహం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య**

**ప్రజాశక్తి-కావలి రూరల్**




రాష్ట్ర ప్రభుత్వం అదానీ కంపెనీకి దాసోహమై విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఆరోపించారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, మెయింటనెన్స్ ఛార్జీల పేరుతో ఎప్పుడో 2014లో వాడుకున్న విద్యుత్కు ఇప్పుడు ఛార్జీలు వెయ్యడం బాధాకరమన్నారు. స్మార్ట్ మీటర్ల రేటును భారీగా పెంచి అదానీకి రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతుందని, బిజెపి పాలిత రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలో మీటర్ రేట్లు భారీగా ఉన్నాయని తెలిపారు. అధికారంలోకి రాక ముందు ఒకలా, వచ్చాక మరోలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. విద్యుత్ ఉద్యమం చంద్రబాబును అధికారం నుండి దూరం చేసిందనేది వైసిపి ప్రభుత్వం మరచి పోకూడదన్నారు. రైతులకు కూడా మోటర్ల పేరుతో మీటర్లను ఏర్పాటు చేస్తూ నడ్డి విరుస్తుందన్నారు. నేటి నుండి 16వ తేదీ వరకు విద్యుత్ ఛార్జీల పెంపుపై వామపక్షాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, జిల్లా రైతు నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : విద్యార్థులు క్రమశిక్షణ మెలిగినప్పుడే విజయం లభిస్తుందని ఫారెన్ సర్వీస్ అధికారి జి.శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు బాలికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. లక్ష్య సాధన చేయాలంటే మనలో నైతికత ఉండాలని ధర్మం ఉండాలని ధైర్యంగా ఉండాలన్నారు. విద్యకు ఏదీ అవరోధం కాకూడదని తెలిపారు. నైతిక విలువలు ఉన్నప్పుడు మాత్రమే విద్యకు విలువ ఉంటుందని, అప్పుడు మాత్రమే విద్య రాణిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు మంచి మార్గంలో ఎలా వెళ్లాలనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయనను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, జనార్దన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నా పొలం ఇప్పించండి సారూ..

**ప్రజాశక్తి-కావలి**

తన భూమిని కాసు మహేశ్వరరావు అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడని, తనకు న్యాయం చేసి, తన భూమిని తనకు ఇప్పించాలని నాగి వెంకటేశ్వర్లు అనే వికలాంగుడు ఆర్.డి.ఒ.ను కోరాడు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా స్థానిక ఆర్డిఒ వి.కె. శీనా నాయక్కు బాధితుడు వైసిపి వికలాంగుల సంఘం నాయకులతో కలిసి వచ్చి వినతిపత్రం అందజేశాడు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కావలి డివిజన్ జలదంకి మండలం కేశవరం పంచాయతీ తిమ్మసముద్రం గ్రామ సర్వే నెంబర్ 656-2లో యకరా4-32సెంట్లు భూమి తమ తండ్రి నాగి సుబ్బారాయుడుకు ప్రభుత్వం అసైన్డ్మెంట్ పట్టా ఇచ్చిందని, అయన తదనంతరం తనకు, తన అన్నకు చెరో యకరా2-16సెంట్లు చొప్పున పంచుకుని సాగు చేసుకుంటున్నామని తెలిపారు. తనకు చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన కాసు పద్మావతి అనే పేరుపై ఆమె భర్త కాసు.మహేశ్వరరావు అక్రమంగా ఆక్రమించుకున్నాడని బాధితుడు, వికలాంగుడు నాగి వెంకటేశ్వర్లు ఆరోపించారు. తహశీల్దారు, ఆర్ఐలు తనకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. తనకు న్యాయం జరిపించి, తన భూమిని తనకు ఇప్పించాలని ఆర్డిఒను కోరాడు. ఈ సందర్భంగా ఆర్.డి.ఒ. స్పందించి, జలదంకి తహశీల్దారుకు ఫోన్ చేసి, బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించారు. బాధితుడి వెంట వికలాంగుల సంఘం నాయకులు పోసిన వెంకట్రావు, వికలాంగులు పాల్గొన్నారు.



ఆర్.డి.ఒ. వి.కె. శీనా నాయక్కు వినతి పత్రం అందజేస్తున్న వికలాంగుడు నాగి వెంకటేశ్వర్లు



## కాన్షీరామ్ వర్ధంతి

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**

బహుజన రాజ్యాధికార పితామహుడు కాన్షీరామ్ 17వ వర్ధంతిని ఆత్మకూరు నియోజక వర్గం అధ్యక్షులు నందా ఓబులేసు ఆధ్వర్యంలో సోమవారం బిఎస్పి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ ఎస్సి ఎస్టి బిసి మైనారిటీలకు రాజ్యాధికారం కల్పించిన గొప్ప పోరాట యోధుడు అని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ కలలు కన్నా బహుజనులకు రాజ్యాధికారం నిజం చేసి చూపిన నిజమైన అంబేద్కర్ వారసుడు అని తెలిపారు. అలాగే కాన్షిరాం స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజుల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేసి ఆత్మకూరులో బిఎస్పి ఏనుగు గుర్తును గెలిపించే దిశగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో బిఎస్పి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి టి.కృష్ణ, నియోజకవర్గం ట్రెజరర్ ధర్మయ్య, రజిని, సంగం, చేజర్ల, మండల బాధ్యులు, టౌన్ అధ్యక్షులు, వార్డ్ ఇన్ఛార్జులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టిడిపి రిలేదీక్ష

**ప్రజాశక్తి-కావలి**



మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, కావలి నియోజకవర్గ టిడిపి పార్టీ కార్యాలయం వద్ద టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో సోమవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. దీక్షలో పాల్గొన్న టిడిపి శ్రేణులు "మేము సైతం - బాబు కోసం", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి", అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఈరోజుకీ చంద్రబాబు నాయుడుని 31 రోజులుగా జైలులో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు మీద అవగాహన కలిగి భవిష్యత్ అవసరాల కోసం ఏమి చేయాలో తెలుసుకుని ముందుగా అడుగులు వేయడమే అసలైన నాయకత్వ లక్షణాలన్నారు. అవి ఈ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు మాత్రమే చేయగలరని, అందుకే తిరిగి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకునే వరకు ప్రతీ ఆంధ్రుడు బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, షేక్.మస్తాన్, గుత్తికొండ కిషోర్ బాబు, మక్కి శ్రీహరి, నూతలపాటి శాంతి కుమార్, మంచాల ప్రసాద్, సురేంద్ర, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు దారుణం

**ప్రజాశక్తి-కావలి** : దళితులపై దాడులు దౌర్జన్యాలు ఎక్కువై పోయాయని, దళితులకు దిక్కు ఎవరు అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ప్రశ్నించారు. సోమవారం కావలి ఆర్డిఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి, ఎఒ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, వెంకటరత్నం, మోహన్ రావు, తదితరులున్నారు.

## ఎఫ్ఎ-2 పత్రాలు పరిశీలన

**ప్రజాశక్తి-ఉదయగిరి**




టీచర్స్ డైరీ ఎఫ్ఎ-2 జవాబు పత్రాలను మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు పరిశీలించారు. సోమవారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల జిసిపల్లి ఎంపిపిఎస్ సంజీవరాజు పల్లి పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతుల విద్యార్థులను తెలుగు, ఆంగ్లం, గణితంలో వారి సామర్థ్య నైపుణ్యాలను పరిశీలించి అభినందించారు. విద్యార్థుల వర్క్ బుక్స్, ఎఫ్ఎ-2 జవాబు పత్రాలను టీచర్స్ డైరీలను పరిశీలించి అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, శుభ్రత పాఠశాల పరిసరాల పరిశుభ్రతను చూసి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలకు ప్రహరీ గోడ కావాలని అడగగా వచ్చే నాడు-నేడు పనులలో మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల అన్ని రికార్డులను పరిశీలిస్తూ పాఠశాలలో అన్ని అంశాలు బాగున్నవని ప్రధానోపాధ్యాయుని అభినందిస్తూ ఇలాగే మంచి ఉత్సాహంతో ప్రగతిని కొనసాగిస్తూ ముందుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు కె.చిరంజీవులు, యజ్ఞ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ప్రజాశక్తి-మర్రిపాడు** : నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై అల్లంపాడు క్రాస్‌రోడ్డు ఆటో - బైక్ ఢీ కొన్నాయి. ఈ ఘటనలో బైక్ మీద ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు కాళ్లు చేతులు విరిగాయి. వెంటనే క్షతగాత్రులను 108లో ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



## ఎఇగా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు



**ప్రజాశక్తి-సీతారామపురం** : మండలంలోని బసినేనిపల్లి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న బాలినేని ప్రవీణ్కుమార్ మండల పంచాయతీ రాజ్ ఎఇగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ రాజ్ సర్కిల్ ఎస్ఇ అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. గత నాలుగేళ్లుగా బసినేనిపల్లి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న బాలినేని ప్రవీణ్కుమార్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అటు ప్రజాప్రతినిధులు ఇటు ఉన్నతాధికారుల మన్ననలను పొంది ఉన్నారు. ప్రవీణ్ కుమార్ పనితీరులోని ప్రతిభను గుర్తించిన ఉన్నతాధికారులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలినేని ప్రవీణ్ కుమార్కు మండల పిఆర్ ఎఇగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు సోమవారం ప్రవీణ్ కుమార్ పిఆర్ ఎఇగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలములో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని రకాల పనులను సకాలంలో సత్వరమే పూర్తి చేస్తామన్నారు.

## దుప్పట్లు పంపిణీ

**ప్రజాశక్తి-కావలి** : హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా పెద్ద కుమారుడు సయ్యద్.హాఫీజ్అలీ జన్మదినం పురస్కరించుకొని సోమవారం రోడ్డు మార్జిన్లో నివసిస్తున్న నీరు పేదలకు, కుష్ఠు వ్యాధిగ్రస్తులకు దుప్పట్లు, బిర్యానీ ప్యాకెట్లు అందించారు. సంస్థ సలహాదారులు చేవూరి.ప్రభయ్య మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థ ద్వారా ఘనీబాషా చేస్తున్న సేవలు అమోఘమని ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా, సంస్థ సలహాదారులు చేవూరి. ప్రభయ్య, సభ్యులు బంకా.క్రాంతి, సయ్యద్.హాఫీజ్ అలీ పాల్గొన్నారు.